# నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# రంగారెడ్డి

శనివారం 9 డిసెంబర్ 2023
SATURDAY, DECEMBER 9, 2023

RANGAREDDY

పేజీలు : 8
PAGES




# తెల్లబంగారం..



# కొనుగోళ్ల జోరు

- ఇప్పటివరకు 17,776 క్వింటాళ్ల పత్తి సేకరణ
- జిల్లాలో 13 పత్తి కొనుగోలు కేంద్రాలు
- సీసీఐతోపాటు ప్రైవేట్ కొనుగోలు కేంద్రాల ఏర్పాటు
- ఈ ఏడాది 2.80 లక్షల క్వింటాళ్ల పత్తి సేకరించడమే లక్ష్యం
- ప్రభుత్వ మద్దతు ధర రూ.7020
- మూడు రోజుల్లోగా రైతులకు డబ్బులు
- ఇప్పటివరకు పత్తిని విక్రయించిన రైతుల ఖాతాల్లో రూ.4.64 కోట్ల చెల్లింపులు
- జిల్లాలో ఈసారి 2.45 లక్షల ఎకరాల్లో పత్తి సాగు

8

వికారాబాద్ జిల్లాలో పత్తి కొనుగోళ్లు జోరుగా సాగుతున్నాయి. దళారుల బారిన పడి పత్తి రైతులు మోసపోకుండా ప్రభుత్వమే సీసీఐ(కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా) ఆధ్వర్యంలో జిల్లావ్యాప్తంగా 13 పత్తి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయగా, ప్రస్తుతం 9 కేంద్రాల్లో పత్తిని సేకరిస్తున్నారు. గతేడాదితో పోలిస్తే కనీస మద్దతు ధర కూడా పెరిగింది. గతేడాది క్వింటాలు పత్తికి రూ.6300 ఉండగా, ఈ ఏడాది 7020లుగా నిర్ణయించారు. అదేవిధంగా ప్రైవేట్ కొనుగోలు కేంద్రాల్లోనూ క్వింటాలుకు రూ.6900ల నుంచి రూ.7100 వరకు చెల్లిస్తున్నారు. జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారులు ఈ ఏడాది 2.80 లక్షల క్వింటాళ్ల పత్తిని సేకరించడమే లక్ష్యంగా పెట్టుకోగా, ఇప్పటివరకు 17,776 క్వింటాళ్ల పత్తిని సేకరించారు. మూడు రోజుల్లోగా రైతుల బ్యాంకు ఖాతాల్లో డబ్బులను జమ చేస్తున్నారు. ఇప్పటివరకు రూ.4.64 కోట్లను పత్తి రైతులకు చెల్లించినట్లు జిల్లాయంత్రాంగం పేర్కొన్నది. జిల్లాలో ఈ ఏడాది 2.45 లక్షల ఎకరాల్లో పత్తి పంట సాగైంది.

– వికారాబాద్, డిసెంబర్ 8 (నమస్తే తెలంగాణ)

7

# తాండూరులో అగ్రిహబ్

- ఎవుసానికి దన్నుగా సాంకేతికత
- రూ.1.58 కోట్ల నిధుల కేటాయింపు
- చురుకుగా సాగుతున్న పనులు
- ఆరు నెలల్లో పూర్తి చేసేందుకు చర్యలు
- వ్యవసాయ పరిశోధన కేంద్రంగా ప్రాంతీయ కార్యాలయం
- నూతన టెక్నాలజీతో అగ్రిబిజినెస్ మెళకువలు నేర్చుకునేందుకు అవకాశం
- అగ్రిహబ్ ఏర్పాటు తాండూరుతో పాటు జిల్లా రైతులకు వరం





సంకేపల్లి గ్రామంలో శుక్రవారం తెల్లవారుజామున చలిమంట కాచుకుంటున్న ప్రజలు

# చలి పంజా..

వామ్మో చలి.. రోజంతా చలే.. చలి పులి పంజా విసురుతున్నది. వేకువజాము మొదలు దట్టమైన పొగమంచు కమ్మేస్తూ ఉదయం 9 గంటలు దాటినా చలి తీవ్రత తగ్గడం లేదు. సెద్దర్లు కప్పుకున్నా..స్వెటర్లు వేసుకున్నా.. మంకీ క్యాపు పెట్టుకున్నా.. మఫ్లర్లు కట్టుకున్నా.. ప్రజలు గజగజ వణికిపోతున్నారు. బయటకు రావాలంటేనే జనం జంకుతున్నారు. కంది పొరుక.. తాటి కమ్మలు, కట్టెలు, చెత్తతో మంట పెట్టుకుని జనం చలికాగుతున్నారు. రంగారెడ్డి జిల్లాలో ఒక్కసారిగా ఉష్ణోగ్రతలు పడిపోయాయి. కనిష్ఠ ఉష్ణోగ్రతలు 13.1 డిగ్రీలకు పడిపోయింది. పాఠశాలలు, కళాశాలలకు వెళ్లే విద్యార్థులు, ఉద్యోగులు, పనులకు వెళ్లే జనం అవస్థలు పడుతున్నారు. వృద్ధులు, చిన్నారులు జాగ్రత్తగా ఉండాలని వైద్యులు సూచిస్తున్నారు. చలి తీవ్రత పెరుగుతుండడంతో ఫుట్‌పాత్‌ల వెంట అమ్మే స్వెటర్లు, జర్కిన్‌లు, మంకీ టోపీలకు గిరాకీ పెరిగింది.

– రంగారెడ్డి, డిసెంబర్ 8(నమస్తే తెలంగాణ)

- జిల్లాలో అత్యల్ప ఉష్ణోగ్రతల నమోదు
- ఉదయం 9 గంటలు దాటినా తగ్గని చలి తీవ్రత
- ఇండ్ల నుంచి బయటికి రావాలంటే జంకుతున్న జనం
- ఇబ్బందులు పడుతున్న ప్రజానీకం
- ఆరోగ్య జాగ్రత్తలు అవసరమంటున్న వైద్యులు

సెంటర్ స్ప్రెడ్‌లో..




# మహిళలకు.. ఉచిత ప్రయాణం

- ఆర్టీసీ డిపోలకు అందిన ఆదేశాలు
- నేటి మధ్యాహ్నం నుంచి ప్రారంభం
- ఏదైనా గుర్తింపు కార్డుతో ప్రయాణించాలన్న అధికారులు

7